

జమ్మికుంట: 23వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సోదరుడు ప్రతీక్‌రెడ్డి



21వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

# బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

- **హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి 'పాడి'నే గెలిపించుకోవాలి**
- **ఇంటింటా పార్టీ శ్రేణుల విస్తృత ప్రచారం**



వీణవంక: దేశాయిపల్లిలో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి

జమ్మికుంట, నవంబర్ 28: బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే స్వరాష్ట్రంలో సమగ్రాభివృద్ధి సాధ్యమైందని, ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు వరమని బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సోదరుడు ప్రతీక్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 30 వార్డుల్లో.. మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ముందుకు సాగారు. బీఆర్ఎస్ ఇప్పటి వరకు ప్రజలకు అందిస్తున్న సంక్షేమాన్ని, అభివృద్ధిపై చర్చించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ఆగమైపోతామని, ఆ పార్టీల వ్యతిరేక కార్యక్రమాలను ఓటర్ల ముందుంచారు. ఆలోచింపజేశారు. అనంతరం ఆయా ప్రచార కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడుతూ.. ఉప ఎన్నికల్లో జరిగిన తప్పిదాన్ని సరిచేసుకుందామని, పైసా పనిచేయని ఈటలకు ఓటుతో తగిన గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. పాడి కౌశిక్‌రెడ్డినే గెలిపించుకుందామని, రూ.వెయ్యి కోట్ల అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థితోనే సాధ్యమన్నారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఇల్లందకుంటలో..**

ఇల్లందకుంట, నవంబర్ 28: మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచులు రాజు, దిలీప్ రెడ్డి, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, రజితావాసుదేవరెడ్డి, మొగి, మానసామహేందర్, వనమాలావాసు, మల్లయ్య, అరుణాసదానందం, రఫీఖాన్, ఎంపీటీసీలు చిన్నరాయుడు, ఎక్కటి సంజీవరెడ్డి, ఓదెలు, ఐలయ్య, ఎంపీపీ పావనీవెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్లు కందాల కొమురెల్లి, వీరస్వామి, మున్సిపల్ మాజీ చైర్మన్ రామస్వామి, మాజీ వైస్ ఎంపీపీ చుక్క రంజిత్, మాజీ సర్పంచులు బుర్ర రమేశ్, కుమారస్వామి, నాయకులు వేణు, విక్రమ్, రాజబాబు, ప్రమోద్, రత్నాకర్, కుమారస్వామి, రాజిరెడ్డి, రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

**వీణవంకలో..**

వీణవంక, నవంబర్ 28: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా కుటుంబ సభ్యులతో పాటు మండల ప్రజాప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పాడి కౌశిక్‌రెడ్డి తండ్రి సాయినాథ్‌రెడ్డి, సోదరులు కార్తీక్‌రెడ్డి, ప్రతీక్‌రెడ్డితో పాటు ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి, జడ్పీటీసీ మాడ వనమాల-సాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ వివరించారు. హుజూరాబాద్ నియోజవర్గంలో మరింత అభివృద్ధి జరుగాలంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

**హుజూరాబాద్‌లో..**

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 28: పట్టణంలోని 7, 26, 27వ వార్డుల్లోని అంబేద్కర్ చౌరస్తా, సూపర్ బజార్‌రోడ్, వరంగల్‌రోడ్, బండఅంకూస్ వాడ తదితర ఏరియాల్లో రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్‌చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, టౌన్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్లతో కలిసి ముమ్మర ప్రచారం చేశారు. 15వ వార్డులోని కొత్తపల్లిరోడ్‌లో పార్టీ పట్టణ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కల్లెపల్లి రమాదేవి తదితర నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి, కారు గుర్తుకు ఓటేసి పాడి కౌశిక్ రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఆయా కార్యక్రమాల్లో 7, 15, 26, 27వ వార్డుల కౌన్సిలర్లు నిర్మల, కేసిరెడ్డి లావణ్య, తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, రమాదేవి, వార్డు అధ్యక్షులు చింతల ఓంరాజ్, వడ్లకొండ కిరణ్‌గౌడ్, ఎం దోనీ, మూశం మార్కండేయ, మైనార్టీ అధ్యక్షుడు ఎండీ ఇసాక్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఇమ్రాన్, బీఆర్ఎస్ నాయకులు రవీందర్‌రావు, కొలిపాక అజయ్, హరిబాబు, భూపతిరాజ్, రేణుక, కిషన్‌రెడ్డి, జే రాజేందర్, అన్నయ్యలింగం, వేణు, శ్రీకాంత్, రమేశ్‌యాదవ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మొన్న హరీశ్‌రావు.. నిన్న కేటీఆర్

- **నియోజకవర్గంలో మంత్రుల కార్నర్ మీటింగ్‌లతో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్**

జమ్మికుంట, నవంబర్28: బీఆర్ఎస్ హుజూరాబాద్ నియోజకవర్గ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి మద్దతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, మంత్రి హరీశ్‌రావు కార్నర్ మీటింగ్స్ బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపాయి. ప్రచారంలో భాగంగా వారం వ్యవధిలో ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట, హుజూరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఆయా కార్నర్ మీటింగ్‌లు అదిరిపోయేలా సాగాయి. వేల మంది నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సమావేశాలకు స్వచ్ఛందంగా పోటీపడి రాగా, కార్నర్ మీటింగ్‌లలో ఆద్యంతం మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రభుత్వ ప్రగతిని వివరించారు. విపక్షాలకు దిమ్మ తిరిగేలా విమర్శనాస్త్రాలు సంధించారు. మంత్రులు, అభ్యర్థికి అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పట్టారు. జై తెలంగాణ.. జై కేసీఆర్.. జై కౌశికన్న.. అంటూ నినాదాలు ఇంకా నియోజకవర్గంలో మార్మోగుతూనే ఉన్నాయి. కాగా, ఒకే ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతూ... కార్నర్ మీటింగ్‌లలో అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి చేసిన అభ్యర్థనను ప్రజలు స్వీకరిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు గుణపాఠం చెప్పాలని భీష్మించుకున్నారు. పాడి కౌశిక్‌రెడ్డికే పట్టంగట్టాలని ఆయా వర్గాలు స్వచ్ఛందంగా తీర్మానాలు చేస్తుండడం పార్టీ శ్రేణులకు రెట్టింపు ఉత్సాహాన్నిస్తున్నది.



హుజూరాబాద్‌టౌన్:15వార్డులోని కొత్తపల్లిరోడ్‌లో గడప గడపకూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, కౌన్సిలర్ రమాదేవి, నాయకులు, మహిళలు



ఇల్లందకుంటలో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తున్న నాయకులు, కార్యకర్తలు

### మీ కడుపులో తలపెట్టి అడుగుతున్నా..

# ఒక్క అవకాశం ఇవ్వండి

### *బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కౌశిక్‌రెడ్డి భావోద్వేగం*

కమలాపూర్, నవంబర్ 28: 'మీ కడుపులో తలపెట్టి అడుగుతున్నా.. ఒక్క అవకాశం ఇవ్వండి' అంటూ బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కమలాపూర్‌లో భార్య శాలిని, కూతురుతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ప్రజలు భారీ సంఖ్యలో తరలి రాగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. 'నన్ను, నా భార్య, నా బిడ్డను సాదుకుంటరో.. సంపుకుంటరో మీ ఇష్టం. ఆలోచించి ఓటు వేసి ఓటు వేయండి. మీ దయ అంటున్న, మీ దండమంటున్న, మీ కడుపులో తలకాయపెట్టి అడుగుతున్న.. ఒక్కసారి అవకాశం ఇవ్వండి' అంటూ వేడుకున్నారు. దీంతో ఒక్కసారిగా బీఆర్ఎస్ కార్యకర్తలు భావోద్వేగంతో కౌశికన్న కారు గుర్తుకే మన ఓటు అని నినాదాలు చేశారు. రెండో నంబర్ కారు గుర్తుపై ఓటు గుద్దితే కుయి కుయ్యిమని వినిపించాలె అన్నారు. ఖాసీంపల్లి, మర్రిపెల్లి గూడెం గ్రామాల్లో కౌశిక్‌రెడ్డి భార్య శాలిని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వచ్చిన కౌశిక్‌రెడ్డి సతీమణీ శాలినికి బీఆర్ఎస్ కార్యకర్తలు, కారు గుర్తు ఉన్న ప్లకార్డులు, మహిళలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. ప్రచారం ముగుస్తుండటంతో కారుగుర్తుకు ఓటేసి కౌశిక్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని శాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ కట్కూరి విజయ, ఎంపీపీ రాణీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కమలాపూర్‌లో దండంపెడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి

## 'పాడి'ని భారీ మెజార్టీతో గెలిపించాలి



గెల్లు శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న యాదవ సంఘం నాయకులు

హుజూరాబాద్ రూరల్, నవంబర్ 28: హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ కోరారు. మంగళవారం మండలంలోని చిన్నపాపయ్యపల్లి గ్రామంలో యాదవ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులే గెలుస్తున్నారని, మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరేనని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కౌశిక్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొరెడ్డి వెంకట కిషన్‌రెడ్డి, యాదవ సంఘం నాయకులు, తదితరులున్నారు.

## కౌశిక్‌రెడ్డికే మా మద్దతు

- **విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సారంగం**



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు సారంగం

హుజూరాబాద్‌టౌన్, నవంబర్ 28: రాష్ట్ర అభివృద్ధితో పాటు దళితుల అభ్యున్నతికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌కే తమ మద్దతు అని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కొడపాక సారంగం, జిల్లా కార్యదర్శి జీడి లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. ప్రధాని నరేంద్రమోదీ బీజేపీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీల వర్గీకరణ చేస్తానని చెప్పి మోసం చేసింది మరచి, మళ్లీ కొత్త నాటకాలకు తెర లేపారన్నారు. ఎస్సీ ఉపకులాలను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేయాలని బీజేపీ చూస్తున్నదన్నారు. మందకృష్ణను అడ్డం పెట్టుకొని ఎస్సీ ఉపకులాల ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.